ప్రజాశక్తి
సోమవారం 16 డిసెంబర్ 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు





మరింతగా కమ్యూనిస్టుల అవసరం

- ప్రత్యామ్నాయ విధానాలు కావాలి
- ఐక్య ఉద్యమాలకు పునరంకితం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
- ముగిసిన సిపిఎం గుంటూరు జిల్లా మహాసభ
- జిల్లా నూతన కార్యదర్శిగా వై.నేతాజి ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో, రాష్ట్రంలో బూర్జువా పార్టీలు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయని, ఈ నేపథ్యంలో ప్రతాయమ్నాయ విధానాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. పార్టీలు, ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా విధానాల్లో మార్పు రావట్లేదన్నారు. ప్రజల జీవితాలు రోజురోజుకూ దిగజారి పోతున్నాయన్నారు. మారాల్సింది పార్టీలు మాత్రమే కాదని, విధానాలు మారాలని, ప్రజా ప్రయోజనాలతో కూడిన విధానాలు రావాలన్నారు. అందుకోసం కలిసొచ్చే పార్టీలతో రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలు చేపడతామన్నారు.

స్థానిక బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో రెండ్రోజల పాటు నిర్వహించిన సిపిఎం 25వ జిల్లా మహాసభ ఆదివారం ముగిసింది. రెండ్రోజులపాటు ప్రతినిధులు పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్‌లో చేయాల్సిన ఉద్యమాలపై సమగ్రంగా చర్చించి కర్తవ్యాలు నిర్దేశించుకున్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తీర్మానాలు ఆమోదించారు. కె.నళినీకాంత్, ఎస్.ఎస్.చెంగయ్య, ఎల్.అరుణ అధ్యక్షవర్గంగా మహాసభ జరిగింది. ముగింపు సభలో బాబూరావు మాట్లాడుతూ ప్రపంచంలో, దేశంలో పెట్టుబడిదారీ పాలకులు ప్రజల మౌలిక ▶ 2లో



జిల్లా నూతన కమిటీతో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు, రమాదేవి

నేతాజి కార్యదర్శిగా నూతన కమిటీ

మహాసభలో 21 మందితో సిపిఎం గుంటూరు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వై.నేతాజి నూతన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కార్యదర్శివర్గ సభ్యులుగా పాశం రామారావు, ఎన్. భావన్నారాయణ, ఈమని అప్పారావు, కె.నళినీకాంత్, ఎం.రవి, బి.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎస్.ఎస్. చెంగయ్య, దండా లక్ష్మీనారాయణ, కె.అజయ్‌కుమార్, బి.లక్ష్మణరావు, ఎం.ఎ.చిష్టీ, చైతన్య, వి.జవహర్‌లాల్, పి.కృష్ణ, వి.దుర్గారావు, వై.కృష్ణకాంత్, బి.ముత్యాలరావు, బి.సుధాకిరణ్, ఎల్.అరుణ, డి.శ్రీనివాసకుమారి ఎన్నికయ్యారు.



వై.నేతాజి

కార్యదర్శివర్గ సభ్యులు



పాశం రామారావు



ఎన్.భావన్నారాయణ



ఇ.అప్పారావు



కె.నళినికాంత్



ఎం.రవి



బి.వెంకటేశ్వర్లు



ఇసుకను అక్రమంగా తవ్వుతుండగా అధికారులు ఇటీవల స్వాధీనం చేసుకున్న వాహనాలు

దిగిరాని ఇసుక ధరలు

ఫార్సుగా ఉచిత విధానం - మందగమనంగా భవన నిర్మాణం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వర్షాలు తగ్గాయి...ఇసుక సరఫరా మెరుగుపడింది... కానీ ధరలు మాత్రం తగ్గడం లేదు. ఉచిత ఇసుక విధానం అమలులో అభాసుపాలవుతోంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇసుక ధరలు ఇప్పటికి పూర్తి స్థాయిలో తగ్గలేదు. ఈ ఏడాది జులై ఎనిమిదిన ఉచిత ఇసుక విధానం ప్రకటించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉచిత ఇసుక విధానం అమలుకు అనేక బాలరిష్టాలు ఎదురయ్యాయి. సెప్టెంబరు ఒకటి నుంచి దాదాపు 3 నెలల పాటు కృష్ణాతీరానికి వరద కొనసాగింది. డిసెంబరు ఒకటి నుంచి వర్షాలు లేవు. వరదలు ఆగిపోయాయి. ఇసుక తీసుకునేందుకు అనుమతులు కూడా ఇచ్చారు. ట్రాక్టర్ల ద్వారా ఎవరైనా ఉచిత ఇసుక తీసుకు వెళ్ల వచ్చునన్న నిబంధనలు పెట్టినా ధరలు మాత్రం తగ్గడం లేదు. కేవలం రవాణా ఛార్జీలు చెల్లించి ట్రాక్టర్ల ద్వారా ఉచిత ఇసుక తీసుకువెళ్లే వెసుల బాటు కల్పించారు. అయినా మాఫియా చేతుల్లోనే ఇసుక విక్రయాలు జరుగుతున్నాయి.

గత పదేళ్లుగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా హవా కొనసాగించే కొంత మంది సిండికేట్లు మళ్లీ చక్రం తిప్పుతున్నారు. ఫలితంగా అమరావతి ప్రాంతం నుంచి ట్రాక్టరు ఇసుక గుంటూరు వచ్చే సరికి రూ.6 వేలు చెల్లించాల్సి వస్తోంది. లారీ అయితే రూ.25 వేల నుంచి రూ.30 వేలకు తగ్గడం లేదు. ఇక ఉచిత ఇసుక విధానం ఎక్కడ ఉందని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఎవరికి ▶ 2లో

8లో

విద్యుత్ బిల్లులు దహనం చేస్తున్న నాయకులు



విద్యుత్ ఛార్జీలపై ప్రజల్ని వంచించారు

బెల్టుషాపులను ఉపేక్షించం

నాటుసారా నిరోధానికి నవోదయం చైతన్య కార్యక్రమం

ప్రజాశక్తితో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు

పొట్టి శ్రీరాములుకు నివాళులు

దాతల సహకారంతో జిజిహెచ్ అభివృద్ధి : కేంద్ర మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దాతల సహకారంతో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ పొదిలి ప్రసాద్ జింఖానా సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ను రూ. 10 కోట్ల వ్యయంతో అదనంగా రెండు అంతస్తుల విస్తరణ పనులకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. జిజిహెచ్ సర్వీస్ బ్లాకులో జింఖానా సంస్థ అధినేత పొదిలి ప్రసాద్ ఆధ్వర్యంలో చేపడుతున్న అదనపు అంతస్తుల విస్తరణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కేంద్రమంత్రి పెమ్మసాని మాట్లాడుతూ ఒక డాక్టర్ కు మెడలో స్టేతస్కోప్ ఎలా ఉంటుందో గుంటూరు జిజిహెచ్ కు పూర్వ వైద్యుల సేవలు ఒక మణిహారంలా ఉంటాయన్నారు. రూ. పదికోట్ల వ్యయంతో రెండు అంతస్తుల నిర్మాణం, తల్లి పిల్లల విభాగం, తదితర నిర్మాణాలు జరుగుతుందన్నారు. ఆంధ్ర , తెలంగాణ లో ఎన్నో మెడికల్ కాలేజీలు ఉన్నాయని ఎంతోమంది ఇక్కడ విద్యను అభ్యసించి విదేశాలలో డాక్టర్లుగా పని చేస్తు ఉన్నత స్థితిలో ఉన్నారని, అయితే వారిలో ఎంతమంది వెనుకకు వచ్చి తాము చదువుకున్న కళాశాల ప్రభుత్వ హాస్పిటల్స్ పై దృష్టి పెట్టి అభివృద్ధి చేయటానికి ముందుకు వస్తున్నారనేది ఇక్కడ ముఖ్యమన్నారు. ఎవరో ఒకరు బాధ్యత తీసుకుంటేనే కానీ పని జరగదని దీనిని డాక్టర్ పొదిలి ప్రసాద్ లీడర్షిప్ తీసుకున్నారన్నారు. డాక్టర్ పొదిలి ప్రసాద్ గుంటూరు మెడికల్ కళాశాల లైబ్రేరి, ఆడిటోరియం, తల్లి పిల్లల హాస్పిటల్ కు అందించిన విరాళాలు యూఎస్ లో 40శాతం టాక్స్ కట్టి డొనేషన్ గా అందించారన్నారు. గుంటూరు ప్రజల సంక్షేమానికి ఉపయోగపడేలా జింఖానా నిర్వాహకులు మరింతగా సహకరిస్తారని కోరుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి మెగా డోనర్ డాక్టర్ పొదిలి ప్రసాద్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో సీటు సాధించడం అంత సులభమైనది కాదని, తనకు కూడా తొలి ప్రయత్నంలో ఆ సీటు దక్కలేదన్నారు. కన్నతల్లికి ఏమి చేసినా రుణం తీరదు, అలాగే జన్మభూమికి ఏం చేసినా, ఎంత చేసినా, ఆ రుణం తీరదన్నారు. ఇతర సంస్థల కంటే జింఖానా ఒక విజయవంతం కావడానికి ఒక స్పష్టమైన స్ట్రక్చర్, ప్లానింగ్ ఉండడమే ఒక ప్రధాన కారణమన్నారు. జింఖానా కో-ఆర్డినేటర్లు డాక్టర్ నూతక్కి వేంకటేశ్వర రావు, డాక్టర్ బసవ పున్నయ్య, డాక్టర్ ప్రభాకర రావు, బాల భాస్కర్ రావు, హనుమంత రావు లు నిస్వార్ధంగా, నిజాయితీగా సేవలు అందించారని కొనియాడారు. కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతి నెల సమావేశాలు నిర్వహించి ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకొనడం జరుగుతుందన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, చైర్మన్ బిల్డింగ్ కమిటీ యూఎస్ఏ జింఖానా డాక్టర్ సాగిరెడ్డి బాబురెడ్డి, నాట్కో వైస్ చైర్మన్ సదాశివరావు, తులసి సీడ్స్ అధినేత శ్రీ రామచంద్ర ప్రభు, టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, ఏపి ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపిఎల్ఐడిసి ఏపి చైర్మన్ పిల్లి మాణిక్యరావు, మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ యశస్వీ రమణ, డిఎంహెచ్ఓ డా.విజయ లక్ష్మీ, సిఎంఓహెచ్ఓ డా.శోభ రాణి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ శనక్కాయల ఉమామహేశ్వరరావు, డాక్టర్ సయ్యద్ రసూల్, కార్పొరేటర్లు ముత్తినేని రాజేష్, పోతురాజు సమత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని తదితరులు



టెన్త్‌లో ప్రతిభ కలిగిన విద్యార్థినీలకు స్కాలర్‌షిప్‌లు

30లోగా దరఖాస్తులు ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిభ కల్గిన పేద విద్యార్థులకు స్కాలర్ షిపులు ఇస్తున్నట్టు సమితి అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు తెలిపారు. గుంటూరులోని సమితి ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2024 మార్చి, ఏప్రిల్‌లో జరిగిన టెన్తు పరీక్షల్లో 480 మార్కులు వచ్చిన వచ్చిన విద్యార్థినీలకు ఒక్కొక్కరికి రూ.7వేలు చొప్పున పారితోషికం అందిస్తామన్నారు. ఈనెల 15 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వారే దరఖాస్తు చేయడానికి అర్హులని తెలిపారు. స్వయంగా తమ కార్యాలయంలోనే దరఖాస్తు తీసుకుని సంబంధిత ధృవపత్రాలతో ఈనెల 30వ తేదీలోగా అందివచ్చునని తెలిపారు. మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఎస్ఎస్‌సి ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివిన వారే దరఖాస్తు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థినీలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ చదువుతూ ఉండాలన్నారు. వికలాంగులు, తల్లి లేదా తండ్రిలేని వారికి గరిష్టంగా 420 మార్కులు కంటే ఎక్కువ వస్తే పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. వార్షిక ఆదాయం రూ.లక్ష కు మించని అన్ని కులాలకు చెందిన విద్యార్థినీలు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. సమితి కార్యదర్శి చుక్కపల్లి రమేష్, కోశాధికారి గోరంట్ల పున్నయ్య చౌదరి పాల్గొన్నారు.



విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం డాక్టర్ రంజన్ బాబు కమ్యూనిటీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 10వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రగ్బీ ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోటీలకు ముఖ్య అతిధిగా హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రగ్బీ క్రీడ "సై" సినిమా తర్వాత రాష్ట్రంలో ఆదరణ పొందిందన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. రగ్బీ క్రీడకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. త్వరలో నరసరావుపేటలో రాష్ట్ర స్థాయి సీనియర్ రగ్బీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిరంగిపురంలో ఇటువంటి పోటీలను ఏర్పాటు చేయడం పట్ల కళాశాల యజమాన్యం పల్నాడు రగ్బీ అసోసియేషన్ నిర్వాహకుల కృషిని ఎమ్మెల్యే ప్రశంసి ంచారు. ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ 2016లో రియో ఒలంపిక్స్ లో రగ్బీ క్రీడ చేరిందన్నారు. నాటి నుండి క్రమం తప్పకుండా రాష్ట్రంలో పోటీల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీలో ఈ క్రీడకు గుర్తింపు లభించిందని ఒలంపిక్ క్రీడ కావడంతో విద్యా,ఉద్యోగ అవకాశాల్లో రగ్బీ క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

పొట్టి శ్రీరాములకు ఘనంగా నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆంధ్ర రాష్ట్ర అవతరణ రాజులు పొట్టి శ్రీరాములు వర్ధంతిని తాడేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి బాధ్యుడిగా పొట్టి శ్రీరాములు గెలిచారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్కే అన్వర్, అనిల్ కుమార్, టి కోటేశ్వరరావు, ఎస్కే అన్వర్, నాంచారయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

దిగిరాని ఇసుక ధరలు

(మొదటిపేజీ తరువాయి)

ఇష్టం వచ్చినటు వారు తవ్వుకుపోతున్నారు. రీచ్‌లపై అధికారులకు పట్టులేకుండాపోయింది. మున్నంగి వద్ద రీచ్‌లోపల నదీ గర్భంలోనే రోడ్డు నిర్మాణం వివాదస్పదం అయింది. అయినా అధికారులు స్పందించడం లేదు. గత ఐదు నెలలుగా ఉచిత ఇసుక సరఫరా ఫార్సుగా మారింది. ఇసుక సరఫరా లేక నిర్మాణ దారులు అల్లాడుతున్నారు. మరోవైపు నిర్మాణాలు జరగక ఉపాధి లేక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఇసుక రవాణాలో అక్రమాలు కూడా పెరుగుతున్నాయి. చామర్తి, ఉద్దండ్రాయునిపాలెం, అంబటిపూడి, చింతలపల్లి, కెవి పాలెం రీచ్‌లలో ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు ఇసుక తీసుకుపోతున్నారు. ధరలుకూడా ఎవరికి తోచిన ధరలు వారు చెబుతున్నారు. ఎక్స్‌లేటర్లతో నదీ గర్భంలో కూడా తవ్వకాలు కొనసాగిస్తున్నారు. టన్నుకు రూ.600 నుంచి రూ.700 వరకు వసూలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగానే కూటమి ప్రభుత్వంలో కూడా దోపిడీ కొనసాగుతోంది. కార్మికులతో ఇసుకను బయటకు తీసుకు వస్తామని టెండర్లు పొందిన వారు కూడా భారీ యంత్రాలతో నదీగర్భం నుంచి ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. రాత్రి వేళ కూడా ఈ తవ్వకాలు కొనసాగుతున్నాయి. టన్ను ధర గరిష్టంగా రూ.800 వరకు విక్రయిస్తున్నారే ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఇసుక విక్రయాల్లో కీలక భూమిక పోషించిన వారి బినామిలే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పాత పద్ధతిలోనే ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్టు అచ్చంపేట, అమరావతి మండలాల్లో ఇటీవల విజిలెన్సు అధికారులు దాడి చేసి కేసులు కూడా నమోదు చేసినా యంత్రాంగంలో చలనం లేదు.

మరింతగా కమ్యూనిస్టుల అవసరం

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలు పరిష్కారంలో విఫలం చెందారని, దీంతో కమ్యూనిస్టుల అవసరం పెరిగిందన్నారు. దేశంలోనూ బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద, ఆర్థిక విధానాలతో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సమాఖ్య విధానం ప్రమాదంలో పడిందన్నారు. బిజెపి ప్రమాదం నుండి దేశాన్ని రక్షించుకోవటానికి కలిసొచ్చే శక్తులతో ఐక్య ఉద్యమాలకు పునరంకింతం కావాలన్నారు. దీనికోసం రాబోయే ఆలిండియా మహాసభల్లో పార్టీ రాజకీయ విధానాన్ని ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలో పాలక పార్టీలు పెట్టుబడిదారీ అనుకూల ప్రభుత్వాలన్నీ అదానీ సౌర విద్యుత్ ఒప్పందం విషయంలో రుజువైందన్నారు. అదానీ విషయంలో అధికార కూటమిలోని పార్టీలతోపాటు, వైసిపి కూడా కుమ్మక్కైందన్నారు. కూటమి ప్రభుత్వంపై ఆరు నెలల్లోనే భ్రమలు తొలగటం ప్రారంభం అయ్యిందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించి ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. ఈ విధానాలు మారకపోతే ప్రజల నుండి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళలు, బాలికలపై దాడులు పెరిగాయన్నారు. మద్యం వల్ల మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, కుటుంబాలు చిన్నాబిన్నం అవుతున్నాయన్నారు. ప్రజలు ప్రభుత్వ విధానాలను ప్రశ్నించకుండా వారిని మత్తులో ఉంచటానికే మద్యం, మత్తు పదార్థాలను అరికట్టట్లేదన్నారు. గత ప్రభుత్వ విధానాలనే కూటమి ప్రభుత్వం అనుసరిస్తుందని, మార్పేమీ లేదన్నారు. అనంతరం మహాసభలో నూతన కార్యదర్శి వై నేతాజీ, పూర్వ కార్యదర్శి పాశం రామారావు సందేశాలిచ్చారు. మహాసభలో పలు రంగాలకు సంబంధించి ప్రవేశ పెట్టిన తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.



మాట్లాడుతున్న వై నేతాజీ

దంతాల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు

అవగాహన సంస్థ ఆరోగ్య సభలో ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ టి. హర్షవర్ధన్ రెడ్డి

ప్రజాశక్తి -గుంటూరు

మన శరీరంలో గుండె, ఊపిరితిత్తులు మాదిరిగా పళ్ళు కూడా చాలా ముఖ్యమని అవి సరిగ్గా లేకుండా ఉంటే మనం తీసుకునే ఆహారం జీర్ణమయ్యే విషయంలో సమస్యలు తలెత్తుతాయని ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ టి హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం అవగాహన సంస్థ కార్యాలయంలో దంత సమస్యలమీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతు మన దంతాలు ఆరోగ్యంగా లేనప్పుడు సరిగ్గా నమిలి మింగేపరిస్థితి లేకపోవడంతో ఎక్కువగా ఉత్పత్తి గ్యాస్ ట్రబుల్, మలబద్ధకం మరియు ఇతర అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని వివరించారు. రోజు మనం కనీసం రెండు పర్యాయములు పళ్లను శుభ్రం చేసుకోవాలని లేకుంటే మనం ఆహారం తిన్నప్పుడు పళ్ళలో ఇరుక్కుంటుందని మనం ఎప్పుడైతే పళ్లను శుభ్రపరచుకోమో లేదా పుక్కిలించమో ఆ ఇరుక్కున్న ఆహారం కుళ్లిపోయి రకరకాల ఇన్ఫెక్షన్లు రావడానికి కారణమై చిగుళ్ళు, పళ్ళు దెబ్బతింటాయని వివరించారు. మనకు పళ్ళు పుచ్చిన సందర్భాల్లో గాని, ఊడిన సందర్భాల్లో గాని ప్రస్తుతం చాలా అధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయని. వాటిల్లో మొదటి రకం పళ్ళ సెట్లు అని ఈ విధానంలో పళ్ళ సెట్లను పెట్టించుకున్న వారు రోజు రాత్రిపూట ఆ అమర్చిన పళ్ళ సెట్టును తీసి మరలా ఉదయం పెట్టుకోవాల్సి వస్తుందని, వాటిని రోజు పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఉండాలన్నారు . అదే డెంటల్ ఇంప్లాంట్ విషయంలో మనం రోజు బయటకు తీసే పనిలేదని వాటిని శుభ్రపరచుకోవడం చాలా తేలికని తెలిపారు. ఇంప్లాంట్స్ అమర్చేముంది గుండజబ్బులు ఉన్నవారు కార్డియాలజిస్ట్ సలహా తీసుకోవాలన్నారు. పెద్ద వయసు వారు తరచూ పళ్ళలో ఏదో ఒక ఆహారం ఇరుక్కోవటం జరుగుతుందని కావున వారు ఇంట్రా డెంటల్ బ్రష్ లను వాడి శుభ్రపరచుకొని వచ్చునని తెలిపారు. కనీసం ఆరు నెలలకు ఒకసారైనా దంత వైద్యుని సంప్రదించి దంత పరీక్షలు చేయించుకొని అవసరమైతే క్లీనింగ్ చేయించుకోవాలని లేకపోతే ఆ దంతాలపై ఏర్పడిన పాచి పెంకుల మారి చిగుళ్ల లో వివిధ ఇన్ఫెక్షన్లు అయి చివరకు దంతాలను తీసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం అవగాహన సభ్యులు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. సభకు టీవీ సాయిరాం కోఆర్డినేటర్ గా వ్యవహరించగా, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాని , రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మా రెడ్డి విద్యాధర కుమార్ ప్రసంగించారు.

డిఇఓ ఆఫీసులో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి


ప్రజాశక్తి-గుంటూరు

పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆమరణ దీక్ష చేసి, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని డిఇఓ కార్యాలయ పర్యవేక్షకులు జగదీష్ అగర్వాల్ అన్నారు. ఉర్దూ డిఐ ఖాసిం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు కృషి వల్ల తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఆర్.వి.సుబ్బారావు, సిహెచ్.శ్రీనివాసరావు, నాయుడుబాబు, గోపిచంద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా గుంటూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఎంపిడిఓ బండి శ్రీనివాస్ పాల్గొని పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు త్యాగం వల్ల తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని, తెలుగు ప్రజల హృదయాల్లో ఆయన ఎప్పుడూ నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో ఇఓఆర్‌డి కె.శ్రీనివాసరావు, ఏఓ విద్యాసాగర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్

తుళ్లూరులో విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి పెమ్మసాని



ర్యాలీలో పెమ్మసాని చంద్రశేఖర్, తెనాలి శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి - తుళ్లూరు

తెలుగు జాతి పేరును ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తీసుకెళ్లిన మహానాయకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆదివారం తుళ్లూరులో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారీ ర్యాలీ, టపాసులు, విద్యుత్ కాంతుల నడుమ అట్టహాసంగా జరిగింది. కార్యకర్తలు, నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్, శ్రావణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. వారిపై పూలవర్షం కురిపించారు.గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్టీఆర్.. పేద ప్రజల హక్కుల కోసం పోరాడినాడని తెలిపారు. అమరావతి ప్రాంతం ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుండగా, ఇక్కడ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలే దేవుళ్ల-సమాజమే దేవాలయం అని భావించిన ఎన్టీఆర్ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం గౌరవప్రదమైన విషయం' అని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు నెలకుదిటి చందు, పార్టీ అధ్యక్షులు ధనేకుల సుబ్బారావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు కాటా అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

మంత్రి లోకేష్ జోక్యం చేసుకోవాలి

12వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు




ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ సమస్యను మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని పరిష్కరించాలని పోరాట కమిటీ నాయకులు కూరపాటి స్టీవెన్ కోరారు. న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 12 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను తుపాకుల నాగేశ్వరరావు ప్రారంభించారు. దీక్షలో ఏనుగుల సాంబయ్య, వేము వెంకటేశ్వరరావు, దేవరపల్లి అంకయ్య, సిద్దిల బెంజిమెన్, ఎం ఆశీర్వాదం కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో వి వెంకటేశ్వరరావు, బి అంకయ్య, కె ఆదినారాయణ, ఎం గురవయ్య, ఏ నాగేశ్వరరావు, ఎన్ సుబ్బారావు, కె సీత, వై లక్ష్మి, డి రమణ, నవనీతం, టి దుర్గా భవాని పాల్గొన్నారు.

చిరస్మరణీయులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్



సోమేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాపినేని, వశిష్ట తదితరులు

ప్రజాశక్తి -గుంటూరు

ఉన్నత ప్రభుత్వ ఉద్యోగిగా వృత్తి పట్ల నిజాయితీ, నిబద్ధతతో పనిచేయడంతో పాటు సాహిత్య రంగంలో రైతుల, పేద ప్రజల జీవనశైలి, ప్రకృతి పట్ల ప్రేమ, అంతరించిపోతున్న మానవీయ విలువల పట్ల ఆర్ధతతో కథలు, కథానికలు, నానీల పేరుతో వ్రాసిన రచనలు సోమేపల్లి వెంకటసుబ్బయ్య ఉన్నత వ్యక్తిత్వాన్ని, జీవన శైలిని ప్రతిబింబిస్తాయని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో, గుంటూరు జిల్లా రచయితల సంఘం, రమ్య భారతి, సోమేపల్లి లెటరరీ అసోసియేషన్ల సహకారంతో స్థానిక లక్ష్మీపురం కాటన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో 'సోమేపల్లి సాహితీ సౌరభం"పేరుతో ఐదు సాహిత్య సమావేశాలు నిర్వహించారు. తొలుత సోమేపల్లి వెంకటసుబ్బయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన తొలిసభ కు అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.ప్రారంభ ఉపన్యాసం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ చిల్లర భవానీ దేవి మాట్లాడుతూ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ద్వారా యువ రచయితలకు స్ఫూర్తిదాయకంగా కార్యక్రమాలు నిర్వహించిన గొప్ప మానవతావాది వెంకటసుబ్బయ్య అని కొనియాడారు. సోమేపల్లి వెంకటసుబ్బయ్య స్మారక సంచిక "హరిత సంతకం" గ్రంథా ఆవిష్కరణ గావించి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ వెంకటసుబ్బయ్య కుటుంబ, వృత్తి, సమాజ ధర్మాలు సమపాళ్ల లో నిర్వహించి గడిపిన వారి ఉత్తమోత్తమ జీవితం వర్తమాన సమాజానికి ఆదర్శప్రాయం అన్నారు. మానుకొండ ఉపేంద్రరావు, తోటకూర వెంకటనారాయణ, షేక్ ఇస్మాయిల్, వెంకటసుబ్బయ్యతో తమ జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. రెండవ సభ సోమేపల్లి సాహితీ విశ్లేషణ సభకు డాక్టర్ వి నాగరాజ్య లక్ష్మి అధ్యక్షత వహించగా డాక్టర్ సుంకర గోపాలయ్య వచన కవిత్వం, కేజే రమేష్ నానీలపై ప్రసంగించారు. మూడవ సమావేశానికి షేక్ హసింబి అధ్యక్షత వహించగా నాగిశెట్టి నాగేశ్వరరావు వ్రాసిన "నా నానీలు" పుస్తకాన్ని సోమేపల్లి విజయలక్ష్మి ఆవిష్కరించారు. ప్రాతస్మరణీయులు పుస్తకా విష్కరణ అనంతరం 15వ సోమేపల్లి సాహితీ పురస్కారాల సభకు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సాహితీవేత్త కాట్రగడ్డ దయానంద్ మాట్లాడుతూ సోమేపల్లి వెంకటసుబ్బయ్య వారసత్వాన్ని ఆయన కుమారుడు శ్రీ వశిష్ట కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి సాధించిన డొక్కు బండి రచయిత వెంకు సనాతనికి, ఆసరా కథా రచయిత మయూఖ, ఉచిస్టం రచయిత సింగరాజు శ్రీనివాసరావులకు ప్రత్యేక ప్రశంస పురస్కారాలు శాలువా జ్ఞాపిక, నగదు బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు ఎస్‌ఎం సుభాని, నానా, శ్రీ వశిష్ట, విరంచి, ఉమామహేశ్వర రెడ్డి, శర్మ, జయప్రకాష్, పుష్పా దేవి, చంద్రశేఖర్, పలువురు రచయితలు, కవులు, సాహితీవేత్తలుతదితరులు పాల్గొన్నారు

పెనుమాకలో సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-తాడేపల్లి



పెనుమాక లూథరన్ చర్చిలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చర్చి పాస్టర్ ప్రశాంత్ రాజ్ ఆధ్వర్యంలో పాస్టర్ స్వరూప క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ ఆనందంగా జరుపుకోవాలని కొ రారు. 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పిల్లల పాటలు, ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

17న పివిజి రాజు శత జయంతి వేడుకలు



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న ఉదయం 10 గంటలకు గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో విజయనగరం మహారాజా పి.వి.జి. రాజు శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తెలిపారు. రామన్నపేటలోని జనచైతన్య కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పి.వి. జి. రాజు శత జయంతి వేడుకలకు కేంద్ర మాజీ మంత్రి పి. అశోక్ గజపతి రాజు ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ లు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల నిస్వార్ధ వ్యవస్థాపకులకు డాక్టర్ పి. వి. జి.రాజు విద్యా పురస్కారాలను శారదానికేతన్ వ్యవస్థాపకులు ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీ బాయమ్మ దంపతుల వారసురాలు వి. హేమ, పాటిబండ్ల సీతారామయ్య హైస్కూలు వ్యవస్థాపకులు పాటిబండ్ల సీతారామయ్య మనవడు పాటిబండ్ల విష్ణువర్ధన్ , హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ (హీల్) వ్యవస్థాపకులు డాక్టర్ కోనేరు సత్య ప్రసాద్ కు ప్రధానం చేస్తున్నామన్నారు. పి.వి.జి.రాజు రాజ వంశంలో జన్మించినా సామాన్యులకు బాసటగా నిలిచారన్నారు. 5 సార్లు ఎం.ఎల్.ఏ గా, నాలుగు సార్లు లోక్ సభ సభ్యునిగా గెలుపొందినారని, ఆయనకు ఓటమి లేదన్నారు. మానవత నేత టి.ధనుంజయ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి రవి శ్రీనివాస్ రెడ్ పెయిర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి , కొండవీటి కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి ,ప్రముఖ రచయితలు మోదుగుల రవికృష్ణ డాక్టర్ వి .సింగారావు, రెడ్ క్రాస్ కోశాధికారి రవి శ్రీనివాస్, ఓరుగంటి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్ సంజన సింహతో మాట్లాడుతున్న పసుపు రైతు సంఘం నాయకులు

దుగ్గిరాల ఘటనపై నేడు, రేపు ఫోరెన్సిక్ అధికారుల విచారణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని బాధిత పసుపు రైతులు డిసెంబర్ 16, 17 తేదీల్లో దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డ్ వద్దకు చేరుకోవాలని పసుపు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, ములక శివ సాంబిరెడ్డి తెలియజేశారు. ఈ మేరకు తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహను కలిసిన నాయకులకు డిసెంబర్ 16, 17 తేదీల్లో హైదరాబాద్ నుండి ఫోరెన్సిక్ అధికారి జుబేదారు వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించనున్నారని ఆమె వివరాలు తెలిపారు. కనుక పంట నష్టపోయిన రైతుల పెన్షన్ బాండ్లు, బ్యాంక్ అకౌంట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులను పరిశీలిస్తారని సంజన సింహ తెలిపారన్నారు. పసుపు రైతులు నష్టపోయిన ఆధారిత ఒరిజినల్ బాండ్లను తమ వెంట తీసుకురావాలని రైతు సంఘం నాయకులు తెలియజేశారు.



తుళ్లూరు పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డిఎస్‌పి మురళీ కృష్ణ

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - తుళ్లూరు

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తుళ్లూరు డి ఎస్ పి మురళీకృష్ణ హెచ్చరించారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రౌడీ షీటర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. రాజధాని ప్రాంతంలో ప్రశాంత వాతావరణంకు భంగం కలిగించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని చెప్పారు. కార్యక్రమంలో సిఐలు గంగా వెంకటేశ్వర్లు, అంజయ్య, ఎస్ ఐ ఏడుకొండలు, బాబురావు, అంకమ్మ పాల్గొన్నారు.



మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

ఈతకెళ్లిన వ్యక్తి గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

కృష్ణా నదిలో ఈతకు దిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. విజయవాడకు చెందిన ఎం సీతారామిరెడ్డి (58) రోజు మాదిరి గానే అమరావతి కరకట్ట పక్కనే గల ఉండవల్లి ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ సమీపంలో కృష్ణా నదిలో ఈతకు దిగాడు. దిగిన కొద్దిసేపు ఈత కొడుతూ నదిలోకి వెళ్లిన నిమిషాల్లోనే గుండెపోటు వచ్చి మృతి చెందాడు. గజ ఈతగాళ్లు నదిలోకి దిగి ఒడ్డుకు చేర్చారు. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనా స్థలానికి తాడేపల్లి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీతారామిరెడ్డి మృతి వార్త తెలిసిన ఆయన కుటుంబ సభ్యులు నది ఒడ్డుకు చేరుకొని మృతదేహం వద్ద విలపిస్తున్న తీరు అక్కడున్న వారిని కలసివేసింది.

9 మంది జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - యడ్లపాడు : మండలంలోని కొండవీడు గ్రామంలో కోతముక్క ఆడుతున్న సమాచారంతో ఎస్‌ఐ వి బాలకృష్ణ సిబ్బందితో దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుండి రూ. 9880 స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి వారిని స్టేషన్‌కు తరలించారు. ఎస్సై వి బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం తెలిపిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు తదితరులు

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ఎనలేని కృషి : ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి మరువలేనిదని పల్నాడు జిల్లా ఎస్.పి కె.శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలోపొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎస్పి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణకు కీలక పాత్ర పోషించిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు. పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. ప్రపంచంలోనే పేరుగాంచిన ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన ఆ మహానుభావుడు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో ఎఆర్ డీఎస్పీ మహాత్మా గాంధీరెడ్డి, నరసరావుపేట డీఎస్సీ కె.నాగేశ్వరరావు, ఎస్‌బి సిఐ-1 బండారు సురేష్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి మహిళల కబడ్డీ పోటీలకు ఎంఎం మహిళ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థినులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ జూనియర్ విభాగంలో పోటీలకు తమ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారని ఎంఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలల ఛైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు ఆదివారం తెలిపారు. నరసరావుపేట పట్టణం రావిపాడు రోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన ఎంపికల్లో తమ విద్యార్థులు ప్రతిభ చాటారని చెప్పారు. జె.మౌనిక, వి.మౌనికలను రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని, వీరు ఈ నెల 22, 23, 24 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా రావులపాలెంలో జరిగే పోటీల్లో పల్నాడు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటి కళాశాలకు, పల్నాడు జిల్లాకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రామారావు, ఫిజికల్ డైరెక్టర్ శంకర్ యాదవ్, అధ్యాపకులు అభినందించారు.

విద్యుత్ భారాలు మాని.. అవినీతి సొమ్ము రాబట్టండి..

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రెంటపాళ్లలో సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులు దహనం



విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని సిపిఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పి.మహేష్ హెచ్చరించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా మండలంలోని రెంటపాళ్లలో ప్రధాన రహదారిపై ఆదివారం విద్యుత్ బిల్లులు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం రకరకాల పేర్లతో రూ.15486 కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు సిద్ధమైందన్నారు. వైసిపి ప్రభుత్వం అవినీతికి పాల్పడితే ఆ అవినీతికి చట్టబద్ధత కల్పించడానికి ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. రూ.1234 కోట్లు హిందూజ కంపెనీకి కరెంటు తయారు చేయకపోయినా ప్రభుత్వ వైఖరి వలన నిలిపివేసినా తయారు చేసినట్లు భావించి జగన్ ప్రభుత్వం డబ్బు చెల్లించిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ జీవోను రద్దు చేసి చేసి దానిపై విచారణ చేసి ఆ డబ్బును రాబట్టాలని డిమాండ్ చేశారు. ఆ పని చేయకుండా ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నారని విమర్శించారు. దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల పేరిట భారాలు వేస్తున్నారు. ఏనాడో వాడిని కరెంటుకు . ప్రజలపై మరోమారు సర్దుబాటు చార్జీల పేరుతో భారాలు మోపే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి.మేరమ్మ, జె.భగత్ బి.రామారావు, డి.నాగేశ్వరరావు, అనుష, సుజాత, లక్ష్మణరావు, నాగార్జున, గణేష్ పాల్గొన్నారు.

పైరుకు చీరలే రక్ష..!



ఉప్పలపాడు వద్ద పొలానికి రక్షగా కట్టిన చీరలు

ప్రజాశక్తి - వెల్దుర్తి : ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలు ఆ పంటలను కాపాడుకోవడానికి రకరకాల ప్రయత్నాలు వేస్తూంటారు. అందులో భాగంగా ఓ రైతు చీరలతో వినూత్న ప్రయత్నం చేశారు. మండలంలోని పలు గ్రామాల పొలాలు అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండటంతో అడవి పందులు రాత్రి సమయాలలో దాడులు చేస్తున్నాయి. దాంతో పంటలు దెబ్బతింటున్నాయి. ఇక్కడి రైతులు మిర్చి, కంది, జొన్న, పొగాకు, కొన్ని కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. అడవి జంతువులు ఎక్కడ పచ్చగా కనిపిస్తే అక్కడకు వచ్చి చేరుతాయి. అవి ఆహారం తినడం ఏమో కానీ పంట చేనులో అవి చేసే విధ్వంసమే ఎక్కువగా ఉంటుంది. దీంతో వాటి బెడద నుంచి పంటను కాపాడుకునేందుకు మండలంలోని పలువురు రైతులు వినూత్నంగా ఆలోచించారు. అడవి పందులు రాకుండా రంగు రంగుల పాత చీరలను సేకరించి పొలం చుట్టు కంచెను ఏర్పాటు చేశాడు. పంట చుట్టూ ఇలా చీరలను కట్టడం వల్ల జంతువులు దూరం నుంచి మనుషులు ఉన్నట్లుగా భ్రమించి పొలం వైపు రావని రైతులు చెబుతున్నారు.

ఈ అన్నం తినలేకపోతున్నాం..

- ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఎదుట విద్యార్థుల ఆవేదన
- మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల వసతిగృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే
- సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

ప్రజాశక్తి - వినుకొండ



ఎమ్మెల్యేకు సమస్యలు చెబుతున్న విద్యార్థులు

రాష్ట్రంలో గురుకుల విద్యకు కొత్తబాట చూపాలని, మిగిలిన అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ఆకాంక్షని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాలన్నీ కూడా బ్రహ్మాండంగా నడవాలని, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల వసతిగృహాన్ని ఆయన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆదివారం సందర్శించారు. వంట గది, భోజనశాల, మరుగుదొడ్లు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వసతిగహంలో ఫ్యాన్లు లేవని, భోజనం తినలేకపోతున్నామని, మరుగుదొడ్లు అధ్వానంగా ఉండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్న విద్యార్థుల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులకు సూచించారు. హాస్టల్‌ను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. హాస్టళ్లకు పౌష్టికాహారం అందిస్తున్నామని, అందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలు సందర్శిస్తున్నామని అన్నారు. బాధ్యత పట్టని అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా, రాష్ట్రస్థాయి దృష్టికి తీసుకెళున్నామని చెప్పారు. వినుకొండ జ్యోతిరావు పులే బీసీ గురుకుల పాఠశాలలో సౌకర్యాలు ఇంకా ఉన్నాయన్నారు. గత వైసిపి పాలనలో పిల్లలకు ఐదెకరాల స్థలం చూపలేకపోయారని, రెసిడెన్షియల్ భవనం కట్టలేక పోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వసతిగృహాల మరమ్మతులకు రూ.132.96 కోట్లు మంజూరు చేసిందని, మరుగుదొడ్లు, తాగునీరు, ప్రహరీ, వైద్య చికిత్స గది, దోమతెరలు, మంచాలు, పరుపులు, కిటికీలకు మెష్లు వంటివి ఈ నిధులతో సమకూర్చనున్నారని తెలిపారు. పల్నాడు జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలకు సీఎం చంద్రబాబు రూ.3 కోట్లు మంజూరు చేశారని అన్నారు. వినుకొండలో రెసిడెన్షియల్ కళాశాలకు సొంత భవనాలు లేవు కాబట్టి త్వరలోనే స్థలాన్ని కేటాయించి నిధులు తీసుకొచ్చి జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను తీర్చిదిద్దుతామని, రెండెకరాల స్థలం కూడా కేటాయించి అభివద్ధి చేస్తామని చెప్పారు.

అసలు రూ.45..అదనం రూ.95

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కరెంట్ బిల్లులు షాక్ కొడుతున్నాయి. వినియోగించుకున్న యూనిట్లకు వచ్చే బిల్లులు భారీ వ్యత్యాసం ఉంటోందని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికే పనుల్లేక ఒకవైపు, నిత్యావసరాల ధరలు పెరిగి మరోవైపు కుటుంబాలు గడవడమే కష్టంగా ఉంటే విద్యుత్ ఛార్జీల భారం మరింత ఎక్కువగా ఉందని వాపోతున్నారు. ఫిక్సడ్ చార్జీలని, కస్టమర్ చార్జీలని, ఎలక్ట్రిసిటీ డ్యూటీ చార్జీలని, ట్రూ ఆఫ్ చార్జీలని, ఎఫ్.పి.పి.సి.ఎ. 2022వ సంవత్సరం అని, ఎఫ్.పి.పి.సి.ఎ. 2024వ సంవత్సరపు అదనపు చార్జీలని వసూలు చేస్తున్నారు. ఇవన్నీ ఒకెత్తయితే స్మార్ట్ మీటర్ల బిగింపు పేదమధ్య తరగతి ప్రజల్లో మరింత ఆదోళన కలిగిస్తోంది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్సీ, ఎస్టీలూ కంగారు పడుతున్నారు.

ఒక బల్బు, ఫ్యాన్ మాత్రమే అయినా..

తానూరు రమేష్



కరెంట్ బిల్లు రూ.45.60 వస్తే ఇతర చార్జీల కింద అదనంగా రూ.95.59 బిల్లు వేశారు. గతంలో రూ.50 మించి మిల్లు వచ్చేది కాదు. ఇప్పుడు రూ.141 వచ్చింది. పూల దుకాలణంలో రోజు కూలి రూ.300 లెక్కన పని చేస్తుంటాను. ఇంట్లో ఒక్కడినే. పగలంతా దుకాణంలోనే సరిపోతుంది. రాత్రిపూట మాత్రమే ఇంట్లో ఉంటాను. ఒక్క చిన్న బల్బ్, ఫ్యాన్ మాత్ర మే వాడుతున్నా ఎక్కువ బిల్లు వచ్చింది. నేను వాడిన కరెంటుకు రూ.45.60 బిల్లు వస్తే పిక్స్ ఛార్జీలు రూ.10, కష్టమర్ చార్జీలు రూ.25, ఎలక్ట్రిసిటీ డ్యూటీ 44 పైసలు, ట్రూ అప్ చార్జీల కింద రూ.26.43, చార్జీల క్రింద రూ.21.92, ఎఫ్‌పిపిసిఎ చార్జీల కింద రూ.10.80 కలిపి మొత్తం రూ.95.59 అదనంగా బిల్లులో కలిపారు.

ఒక్క యూనిట్ దాటినా...

చిన్న రామయ్యొ, నెహ్రూనగర్.



ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కింద బిల్లు చెల్లించే అవసరం లేకున్నా పండగలు, శుభకార్యాల సమయంలో పొరపాటున 200 యూనిట్లు దాటితే ఇహ అంతే మొత్తానికి విద్యుత్ బిల్లు కట్టాల్సి వస్తుంది. ఒక్క యూనిట్ దాటినా మిగతా అన్ని యూనిట్లకూ చెల్లించాల్సి వస్తోంది. ఈ నిబంధన ఎత్తేసి.. అదనంగా వాడుకున్న విద్యుత్‌కే బిల్లు చెల్లించేలా మార్పు తేవాలి.



MIN/ENERGY CHRGS	45.60
FIXED CHARGES	10.00
CUSTOMER CHARGES	25.00
ELECTRICITY DUTY	1.44
INTEREST ON ED	0.00
SURCHARGE	0.00
GRID CHARGES	0.00
SHORT FALL	0.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
TRUE-UP (29/36)	26.43
FPPCA Charges (04/22)	21.92
FPPCA Charges (10/24)	10.80
Loss/Gain (+ / -)	-0.19
GOVT SUBSIDY	0.00
BILL AMT	141.00
ARREARS	0.00
TOTAL DUE	141.00
AGL Demand	0.00
ACD Amount	0.00
DueDate/Arr.Pending	23/Dec/2024
DISCONNECTION DATE	08/Jan/2025
LAST PAID :125.00 on 15-11-24	
SD Available	200.00

అదనపు ఛార్జీలతో కలిపి వచ్చిన బిల్



మహాసభలో గేయాలు ఆలపిస్తున్న ప్రజానాట్య మండళి కళాకారులు



మహాసభలో సేవలందించిన వాలంటీర్లకు అభినందనలు తెలుపుతున్న నాయకులు

స్థానిక బ్రాడీపేటలో రెండ్రోజుల పాటు జరిగిన సిపిఎం జిల్లా 25వ మహాసభలు ఉత్సాహ పూరిత వాతావరణంలో ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా హాజరైన ప్రతినిధులు ప్రజా సమస్యలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ప్రజనాట్యమండలి కళాకారులు ఆలపించిన ఎర్రజెండా, అభ్యుదయ గేయాలు ఆకట్టుకున్నాయి. మహాసభల నిర్వహణకు సహకరించిన కార్యకర్తలు, ముఖ్యంగా బాల కార్యకర్తలను నాయకులు అభినందించారు. మహాసభల విజయవంతానికి ఆర్థికంగా, హార్దికంగా సహకరించిన పలువురికి మహాసభ ధన్యవాదాలు తెలిపింది.

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ఛానల్‌ను పొడిగించాలి



తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న దొప్పలపూడి రమేష్

సిపిఎం జిల్లా 25వ మహాసభలో రెండో రోజు పలు ప్రజా సమస్యలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. మొత్తం 21 అంశాలపై తీర్మానాలు ఆమోదించారు. దశాబ్దాల కలగా మిగిలిన గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించాలని దొప్పలపూడి రమేష్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది. దీని వల్ల 50 గ్రామాలకు త్రాగునీరు 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. ఏ ప్రభుత్వం అధికారానికి వచ్చినా హామీలు ఇస్తున్నాయని నిధులు మాత్రం ఇవ్వట్లేదన్నారు. గత ప్రభుత్వ హాయంలో భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చారని, నిధులు ఇవ్వలేదన్నారు. భూసేకరణకు తక్షణమే రూ.120 కోట్లు విడుదల చేయాలని, ఆ తర్వాత ప్రాజెక్టు మొత్తానికి రూ.350 కోట్లు విడుదల చేసి విస్తరణ పూర్తి చేయాలని తీర్మానం ఆమోదించారు.

పేదలకు ఇళ్ల పట్టాలు, ఇళ్లు మంజూరు చేయాలి



తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న దొంతిరెడ్డి వెంకటరెడ్డి

జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు, ఇళ్లు మంజూరు చేయాలని డి.వెంకటరెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది. జిల్లాలో షుమారు లక్ష కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు లేవని, చిన్న చిన్న ఇళ్లలోనే రెండు, మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. ప్రభుత్వ భూముల్లో పేదలు గత అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని, అభ్యంతరం లేని భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వాలన్నార. మంగళగిరి నియోజకవర్గంలో 22 వేల కుటుంబాలు ఇళ్లు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. అలాగే పెదకాకానిలో, గుంటూరు నగరంలో ప్రగతినగర్, సుందరయ్య నగర్, చంద్రరాజేశ్వరరావు నగర్ తదితర ప్రాంతాలలో వేలాది కుటుంబాలు నివాసం ఉంటున్నారని, వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. ప్రభుత్వం మంజూరు చేసే ఇళ్లకు రూ.5లక్షలు ఇవ్వాలని, మరో రూ.5 లక్షలు రుణం ఇప్పించాలన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న కె అజయ్‌కుమార్

జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కె.అజయ్ కుమార్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది. పెదవడ్లపూడి హైలెవెల్ ఛానల్‌ను పూర్తిచేయాలి మంగళగిరి రూరల్, దుగ్గిరాల మండలాలలో 25వేల ఎకరాల సాగునీరు అందించే పెదవడ్లపూడి హైలెవెల్ ఛానల్‌ను వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తీసుకరావాలని, వ్యవసాయ సీజన్ ప్రారంబానికి ముందే పంటకాల్వల్లో తూటుకాడ, గుర్రపుడెక్క తొలిగించాలని తీర్మానం ఆమోదించారు.గుంటూరు మిర్చియార్డులో సమస్యలు పరిష్కరించాలని, వరి, పత్తి, శనగ పంటలను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు.



తీర్మానాలకు ఆమోదం తెలుపుతున్న ప్రతినిధులు



గేయాలు ఆలపిస్తున్న మహిళా ప్రతినిధులు

ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేయాలి

ఉచిత ఇసుకను అందిస్తామనే ప్రభుత్వ వాగ్దానం అమలు కావడం లేదు. ఫలితంగా భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పనిలేదు. నెలలో 15 రోజులకు మించి పనిదొరకని స్థితి వుంది. జిల్లాలో షుమారు లక్ష మంది భవన నిర్మాణ కార్మికులున్నారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఇసుక విషయంలో ఏ మాత్రం తేడాలేదు. గతంలో ఇసుక రీచ్‌లలో వై.సి.పి నాయకులు కార్యకర్తలు పెత్తనం చేస్తే, ప్రస్తుతం తెలుగుతమ్ముళ్ళు పెత్తనం కొనసాగుతున్నది. స్థానికంగా ప్రజానీకానికి ట్రాక్టర్స్ ద్వారా ఇసుక తెచ్చికునే వారికి స్వల్ప ఉపశమనం వున్నా, ఇతర వాహనాల ద్వారా దూర ప్రాంతాలకు ఇసుక తీసుకవెళ్ళేవారికి ఇసుక అందడం లేదు. అందినా పెద్దపెద్ద బిల్డర్స్‌కు దొరుకుతున్నది. ముఖ్యమంత్రి పదేపదే శాసనసభ్యుల సమావేశాలు, మంత్రి వర్గ సమావేశాలలో హెచ్చరికలు చేయడం తప్ప క్షేత్రస్థాయిలో ఇసుక విషయంలో ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు హవా కొనసాగుతూనేవుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి వాగ్ధానానికి అనుగుణంగా ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలి. అవకాశం వున్న అన్ని రీచ్‌లను తెరిచి ఇసుకను అందుబాటులోకి తేవాలని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించింది.

ఉపాధి హామి చట్టాన్ని కాపాడుకుందాం

మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని, కుటుంబానికి ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని రోజుకు 600 రూ॥ల వేతనం చెల్లించాలని, పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వం దీని పీకనొక్కటానికి పూనుకుంది. రూ.400 కోట్ల బకాయిలు చెల్లించలేదు. కేంద్రబడ్జెట్‌లో గతసం॥ లక్షకోట్లు కేటాయిస్తే 2023-24 బడ్జెట్‌లో బడ్జెట్‌లో 60వేల కోట్లుకు కుదించింది. ఇది ఏమాత్రం సరిపోదు. ఈ కారణంగా అడిగిన వారందరికి పనులు కల్పించటంలేదు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కొత్త కొత్త నిబంధనలు తెస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పనులు పెంచి పని దినాలు పెంచాల్సింది పోయి కూలీలకు ఇచ్చే వేతనాలను హార్టికల్చర్‌కు మళ్లించాలని నిర్ణయించింది. దీని వల్ల పేదలకు పనిదినాలు తగ్గి నష్టం జరుగుతుంది. అభివృద్ధి పేరుతో పట్టణ ప్రాంతాలను పెంచుతూ పోతున్నారు. దీనితో ఆయా ప్రాంతాల వ్యవసాయ కూలీలందరూ ఉపాధి పనులు కోల్పోయ్యారు. పట్టణ ప్రాంతాల్లోనూ పనుల్లేక పేదలు అవస్థలు పడుతున్నారు. అందువల్ల పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి హామీ అమలును డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది.

మహిళలపై హింసను అరికట్టాలి

మహిళలపై రోజురోజుకీ హింస, దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. సగటున ప్రతి 4 ని॥లకు ఒక మహిళలపై అత్యాచారం జరుగుతున్నది. గృహహింస, వరకట్నం వేధింపులు నానాటికి పెరిగిపోతున్నాయి. గుంటూరులో 2022లో రమ్య అనే అమ్మాయిని ప్రేమించాలని కత్తితో పొడిచిన ఘటన, సిబార్ డెంటల్ కాలేజి అమ్మాయిని ప్రేమించానని పంట పోలాల్లోకి తీసుకెళ్ళి చంపడం, తెనాలి తుమ్మపూడిలో భర్త ఇంట్లో లేడని ఇద్దరు వ్యక్తులు లక్ష్మీతిరపతమ్మ అనే మహిళను అత్యాచారం చేసి చంపివేయడం, మరో అమ్మాయిని ప్రేమించి కారులోనే దెబ్బలు కనిపించకుండా కొట్టడం వల్ల చనిపోయిన ఘటనలు చూస్తుంటే మనసులు కలిచివేస్తున్నాయి. స్త్రీల పట్ల చిన్న చూపు, మహిళలను విలాస వస్తువుల్లాగా చూడటం, వారి స్వతంత్రతను సహించలేని మృగాళ్లుగా మారుతున్నారు. ఇలాంటి ఘటనలు జరగడానికి ముఖ్యంగా మద్యం, మత్తు పదార్థాలు, అశ్లీల వెబ్‌సైట్స్ కారణంగా వున్నాయి. అత్యాచారాలకు పాల్పడిన వారు అధికారుల అండదండలతో అరాచక శక్తులుగా మారుతున్నారు. స్త్రీలపై జరిగే హింసను అరికట్టడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే వున్న హెల్ఫ్‌లైన్లు, వన్‌స్టాప్ సెంటర్లు, షెల్టర్లు, లీగల్ సెల్ ఫోరమ్‌లు ఒక వేదికగా వుండాలి. ప్రతి ఒక్క కేసును త్వరితగతిన పూర్తి చేయడానికి కావాల్సిన ఏర్పాటు చేయాలి. మహిళలపై, పిల్లలపై నేరాలకు పాల్పడే వారిని బహిష్కరించాలి. స్త్రీలపై హింసను ప్రేరేపించే పురుష ప్రాధాన్యతను పెంచే పాఠాలను తొలిగించాలి. బహిరంగ ప్రదేశాలో మహిళలకు భద్రత కల్పించాలి.. అని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది.

మైనార్టీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ముస్లిం మైనార్టీలు నూటికి 90% అసంఘటిత కార్మిక రంగం(మోటారు ఫీల్డు)లో పనిచేస్తున్నారు. వారి ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితి రాష్ట్ర వ్యాపితంగా కూడా చాలా దుర్భరంగా ఉంది. ఎన్నికల సందర్భంలో గత ప్రభుత్వం నవరత్నాలకే పరిమితమై ముస్లింల కోసం కేటాయించిన సంక్షేమ పథకాలను పట్టించుకోలేదు. అందువలన టి.డి.పి, జనసేన, బి.జె.పి కలిసి కూటమిగా పోటీచేసినప్పటికి మద్దతు పలకడం జరిగింది. గత ప్రభుత్వ తప్పిదాలను గమనంలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంది. ఈ బడ్జెట్‌లో 4,376 కోట్లు మాత్రమే సంక్షేమం కోసం కేటాయించడం జరిగింది. ఈ సంఖ్యను పెంచి ఇచ్చిన హామీలు సూపర్ 6 కాకుండా, మైనార్టీలకు సూపర్ 10ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించారు.

అధిక ధరలను అరికట్టాలి


నానాటికి పెరుగుతున్న నిత్యావసర వస్తువల ధరలను అదుపు చేయాలని భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా 25వ మహాసభ డిమాండ్ చేస్తుంది. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యావసర వస్తువలు ధరలు ప్రజలపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. కేంద్రంలో బి.జె.పి 3వ సారి అధికారం చేపట్టిన నాటి నుండి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. సామాన్యులే కాకుండా మధ్యతరగతి ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బి.జె.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సరుకుల ధరలు రెట్టింపుయ్యాయి. అంతేకాకుండా నిత్యావసర వస్తువుల చట్టాలకు చేసిన సవరణలు కూడా ధరల పెరుగుదలకు కారణం. సామాన్యుని నడ్డివిరుస్తున్నా ధరలను తక్షణమే పెరగడం చూస్తున్నాము. కనీసం అన్ని రకాల నిత్యావసర సరుకులను రేషన్ షాపు ద్వారా పేదలకు అందించాలి. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి. నిత్యావసర సరుకుల చట్టంలో చేసిన సవరణలు వెనక్కు తీసుకోవాలి. పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది.



అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి-పల్నాడుజిల్లా

గురజాల గ్రామదేవత శ్రీ పాత పాట అమ్మవారి తిరునాళ్లలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి శాస్త్రోక్తంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో పూర్ణచంద్రరావు, ఆలయ ధర్మకర్త ప్రభు తదితరులు పాల్గొన్నారు.



విద్య ద్వారానే అభివృద్ధి

ప్రజాశక్తి- మాచర్ల

సమాజంలో పేద, మధ్య తరగతి వర్గాలు విద్య ద్వారానే అభివృద్ధి చెందుతాయని ప్రముఖ న్యాయవాది పులిమెల రామారావు అన్నారు. నేటి ప్రపంచంలో విద్య చాలా ప్రాముఖ్యమైనదని చెప్పారు. కార్డ్స్ సంస్థ పల్నాడు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన బాలబాట సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు. బాలికల చదువును మధ్యలోనే ఆపేయవద్దని కోరారు. కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ తదితరులు మాట్లాడారు. అనంతరం బాలబాట డీవోలకు నూతన వస్త్రాలు పంపిణీ చేవారు.

'నిరుద్యోగులను మోసగించిన వైసిపి, టిడిపి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యావంతులైన నిరుద్యోగ యువతను స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడంలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ పోటీ పడుతున్నాయని కాంగ్రెస్ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త ఎం.రాధాకృష్ణ విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాలంటీర్ వ్యవస్థను నియమించారని, ప్రభుత్వ ఖజానా నుంచి వారికి తూతూ మంత్రంగా రూ.5 వేల గౌరవ వేతనమిచ్చి, అయిదేళ్లపాటు వారి శ్రమను దోపిడీ చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లకు గౌరవ వేతనాన్ని రూ.10 వేలు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు ఏకంగా ఆ వ్యవస్థనే రద్దు చేశారని తెలిపారు. గత వైసీపీతోపాటు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా నిరుద్యోగులకు జాబ్‌క్యాలెండర్ ప్రకటించలేకపోయాయని ఎద్దేవా చేశారు.

గ్రానైట్, మార్బుల్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి - విజయపురిసౌత్



గుంటూరు రోడ్డులోని వీవీఎన్ గార్డెన్స్ ఎదురుగా కొత్తమాసు శ్రీరామమూర్తి ఏర్పాటు చేసిన విజయలక్ష్మి గ్రానైట్, మార్బుల్ షాపును మున్సిపల్ చైర్మన్ పోలూరు నరసింహారావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, యనమల కేశవరెడ్డి, డాక్టర్ వై.రామచంద్రా రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతతో కూడిన వెరైటీలను పట్టణ వాసులకు తక్కువ ధరలకే అందించేలా శ్రీరామమూర్తి విజయలక్ష్మి గ్రానైట్ షాపు ఏర్పాటు సంతోషకరమన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమాన్ని సత్తెనపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. గాంధీ చౌక్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు చిల్లంచర్ల కళ్యాణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, ఆర్య వైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు,రామ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో అమరజీవి వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు, పటేల్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పోరాట యోధుడు పొట్టి శ్రీరాములు

ఈపూరు : పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర పోరాట యోధుడని గ్రంథాలయ ఇన్చార్జ్ అధికారి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈపూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప త్యాగశీలని, నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

చిలకలూరిపేట : తెలుగుజాతి ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో చిరంజీవిగా పొట్టి శ్రీరాములు నిలిచిపోతారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలోనూ, మున్సిపల్ కార్యాలయంలోనూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీరాములు స్ఫూర్తి మనలో ఉన్నంత కాలం.. ఆంధ్రరాష్ట్రాన్ని ముక్కలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలనే దుష్టశక్తుల ఆటలు చెల్లవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ శ్రీహరి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చిలకలూరిపేట : పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో షేక్ లాలూ దాదా సాహెబ్ సేవా సమితి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఆయన జీవిత చరిత్రపై విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, ఆర్యవైశ్య కళ్యాణ మంటపం ప్రధాన కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, డాక్టర్ చుక్క విన్సెంట్ పాల్, మహాకవి జాషువా సిద్ధాంత భూమిక అధ్యక్షులు దారా కొండయ్య, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి డి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములు ఆశయాల కోసం పనిచేయాలి

పెదకూరపాడు:ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని క్రోసూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్‌రావు పిలుపునిచ్చారు. అమరజీవి వర్ధంతిని పెదకూరపాడులో నిర్వహించారు. కార్యక్రమంలో పొట్టి సత్యనారాయణ, కాల్వ అప్పారావు, పి.శ్రీనివాసరావు, చంద్రశేఖర్ గుప్తా, చౌట శేఖరు, రావి చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు

మాచర్ల రూరల్ : తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలంటూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, తన ప్రాణాలనే పణంగా పెట్టి తెలుగు జాతి సగర్వంగా తలెత్తుకు తిరిగేలా చేసిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మెయిన్‌రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాచర్ల పట్టణం ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఆర్యవైశ్య నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, రంగా సత్యం, మేడం నాగేశ్వరరావు, పందిరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.







అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యాలు

డెయిరీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఆంధ్రప్రదేశ్ పాల ఉత్పత్తిదారుల సహకర సంఘ వేతన కార్యదర్శులు, వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పాల శీతలీకరణ కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. సత్తెనపల్లి బ్రాంచ్ అధ్యక్షులు ఎం.మధు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సంగం డెయిరీ డైరెక్టర్లు వలివేటి ధర్మారావు, పోపూరి శేషగిరికుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆలూరు రమణయ్య మాట్లాడుతూ సంగం డెయిరీ పరిధిలోని అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర వర్కర్లకు డీవీ సహాయ నిధి ద్వారా రూ.1,50,000, రిటైర్మెంట్ పథకానికి రూ.లక్ష వచ్చే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. ఇందుకు కృషి చేసిన సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, పాలకవర్గ సభ్యులు, అధ్యక్షులు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ధూళిపాళ్ల పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో రెంటపాళ్ల పాల శీతలీకరణ, మేనేజర్ తాడిబోయిన గోపీ, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, పెద్దపాలెం కార్యదర్శి నరసింహారావు, రెంటపాళ్ల కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రమణయ్య

వైభవంగా దత్త జయంతి వేడుకలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక శ్రీ సత్యసాయి ప్రేమ మందిరంలో దత్త జయంతి వేడుకలను ఆలయ ధర్మకర్తలు కె.సాయిహరిప్రసాద్, వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు.అర్చకులు హనుమాచారి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. వేకువజామున స్వామివారికి కాగడా హారతి, మంగళస్నానం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. మధ్యాహ్నం 2 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ సీఎం ఓఎస్డీ ఆవల సత్యనారాయణ, రిటైర్డ్ తహసీల్దార్ నర్సింహారావు, జానారెడ్డి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, వెంకట సుబ్బయ్య, గొంతిన సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



'వైసిపి పాలనలో సాగునీటి రంగం అధోగతి పాలు'

ప్రజాశక్తి - వినుకొండ

ఐదేళ్ల వైసిపి పాలనలో సాగునీటి రంగం పూర్తి అధోగతి పాలైందని, తెలుగుదేశం వచ్చాక తిరిగి బలోపేతం చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. జగన్ జమానాలో సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేశారని, కాలువల్లో పేరుకుపోయిన పిచ్చిమొక్కల తొలగింపునకు, తట్టెడు మట్టి తీసేందుకు కూడా పైసా ఇవ్వలేదన్నారు. కొత్తగా ఎన్నికైన నీటి సంఘాల ప్రతినిధులు ఆదివారం ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులును పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవీ వారికి అభినందనలు తెలిపి మాట్లాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా వారి ఆకాంక్షల మేరకు పనిచేయాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కొత్తగా ఎన్నికైన సాగునీటి ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు.

పొట్టి శ్రీరాములుకు చీఫ్‌విప్ నివాళి

ప్రజాశక్తి - వినుకొండ

పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని నర్సాపేట రహదారి వద్ద ఆయన విగ్రహానికి ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమరణ దీక్షతో ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళని తెలిపారు.



జాతీయస్థాయి పోటీలకు జిల్లా పవర్ లిఫ్టర్లు ఎంపిక

ప్రజాశక్తి-మంగళగిరి

ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే ఫెడరేషన్ కప్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు రాష్ట్ర జట్టులో గుంటూరు జిల్లాకు చెందిన ముగ్గురు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సందానీ ఆదివారం తెలిపారు. మహిళా విభాగంలో షేక్ సాదియా ఆల్మాస్, షేక్ సబీనా, బి చంద్రిక ఎంపికైనట్లుగా పేర్కొన్నారు. ఈ పోటీలకు ఎంపికైన మహిళా పవర్ లిఫ్టర్లను ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గంట వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరరావు, ఆర్ఎన్ వంశీకృష్ణ, గుమ్మడి వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

'బహుజన వ్యాపారులను అణగదొక్కే కుట్ర'

ప్రజాశక్తి-మంగళగిరి

అగ్రకుల రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు రక్షణ కల్పించాలని దళిత బహుజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు కోరారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ రియల్ ఎస్టేట్ వ్యాపారులను అణిచివేసేందుకు అగ్రకుల వ్యాపారులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బెదిరింపులకు పాల్పడుతూ, దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. యథేచ్ఛగా భూకబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు కోరారు.



వైసీపీ ఎస్సీ విభాగం అధ్యక్షునిగా సురేంద్ర

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి నియోజకవర్గానికి చెందిన గెడ్డటి సురేంద్ర వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులుగా నియమితులయ్యారు. వైసీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి సూచనలతో సురేంద్రను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. ఈ సందర్భంగా సురేంద్ర నివాసం వద్ద పార్టీ కార్యకర్తలు, అభిమానులతో సందడి వాతావరణం నెలకొంది. వైసీపీ తెనాలి నియోజకవర్గ పరిధిలో కీలకంగా వ్యవహరిస్తూ, ప్రధాన నాయకులకు అండగా నిలుస్తూ.. ఎస్సీ సామాజిక వర్గానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవి లభించిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. .

అమరజీవి ఆశయ సాధనే నిజమైన నివాళి

ప్రజాశక్తి- దుగ్గిరాల

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాధించుకోగలిగామని.. ఆయన ఆశయ సిద్ధి కోసం ప్రతి ఒక్కరూ దృఢనిశ్చయంతో నూతన రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని రైలు పేటలో ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గద్దె శ్రీనివాస్ కరీముల్లా ఖాన్, జి.మోహినిష్ ఫాల్గుణ్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళులు..

మంగళగిరి : స్థానిక కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళగిరి మెయిన్ బజార్ వద్దనున్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు ఆధ్వర్యంలోనూ, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలోనూ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పందేటి సాంబశివరావు, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సుందరయ్య, కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ఎస్.ఆలింబాషా పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో...

మంగళగిరి : టీడీపీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. శ్రీరాములు త్యాగనిరతిని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ సంకా బాలాజీ గుప్తా గుర్తు చేశారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు శ్రీరాములు

పెదనందిపాడు:పొట్టి శ్రీరాములు జీవితం తెలుగు ప్రజలందరికీ ఆదర్శమని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు గేరా మోహనరావు అన్నారు. శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పెదనందిపాడు ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో నిర్వహకురాలు పి.సుభాషిని అధ్యక్షతన అమరజీవి వర్ధంతిని నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తాడేపల్లి తహసీల్దారు

తెనాలిరూరల్ : పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఎన్ఆర్కే, కెఎస్ఆర్ గుప్తా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోగినేని విజయ్ కృష్ణ అన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులో ఉన్న గుప్తా డిగ్రీ కళాశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు.

ధన్యజీవి పొట్టి శ్రీరాములు : తహసీల్దారు సీతారామయ్య

తాడేపల్లి రూరల్ : అమరజీవి పొట్టి శ్రీరాములు ధన్యజీవి అని తహసీల్దారు డి.సీతారామయ్య అన్నారు. తాడేపల్లి తహసీల్దారు కార్యాలయంలో శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ తెలుగు భాష రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన శ్రీరాములు.. కార్యదీక్ష, పట్టుదలతో సాధించారని గుర్తు చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేదాంతరావు, వీఆర్వోలు మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.







యజమాని, ఫైనాన్స్ కంపెనీ వారు మోసగించారు..

> న్యాయం చేయాలని ఓ లారీ డ్రైవర్ వేడుకోలు

ప్రజాశక్తి-చేబ్రోలు

'సుమారు 45 సంవత్సరాలుగా లారీ డ్రైవర్‌గా పని చేస్తూ, జీవనం సాగిస్తున్నా. దళితుడిని. వృద్ధుడిని. ఏ ఆధారమూ లేనివాడిని. నన్ను లారీ యజమాని, ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వారు మోసం చేశారు. నాకు న్యాయం చేయాల'ని లారీ డ్రైవరుగా పని చేస్తున్న బత్తుల సంసోను అలియాస్ కోటేశ్వరరావు పోలీసులను కోరుతున్నాడు. తాను పని చేసిన లారీ యజమాని చేబ్రోలు మండలానికి చెందిన చిరుమామిళ్ల అనిల్ అలియాస్ అంజి.. ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థతో కలసి మోసం చేసినట్లు వాపోయాడు. దీనిపై గతంలోనే ఎస్పీ గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశానని తెలిపాడు. 'యజమాని ఒత్తిడితో లారీ తీసుకునేందుకు ఒప్పుకున్నా. నా దగ్గర డబ్బులు లేవని చెప్పినా.. కొంత ఫైనాన్స్ ఇప్పిస్తానని చెప్పారు. ఇది జరిగిన 15 రోజుల్లో లారీ ప్రమాదానికి గురైంది. నాతో ఖాళీ చెక్కుపై సంతకం చేయించుకున్నారు. నా చెక్ బుక్కును ఆయన వద్దే ఉంచుకున్నాడు. లారీకి జరిగిన యాక్సిడెంట్‌లో బాబు అనే డ్రైవర్ చనిపోయాడు. నాకు దెబ్బ తగిలి కోమాలోకి వెళ్లా. 21 రోజులు చికిత్స పొంది, ఇటీవలే ఇంటికి వచ్చా. కొద్దిరోజుల తర్వాత అనిల్, ఫైనాన్స్ కంపెనీ గుమస్తా దురుద్దేశంతో నా చేత సంతకాలు పెట్టించారు. యాక్సిడెంట్‌కు గురైన లారీని అమ్మేస్తున్నాం.. ఇంకేమీ ఇబ్బంది లేదని చెప్పారు. కొంతకాలం తరువాత ఫైనాన్స్ వాళ్లు నా చెక్‌బౌన్స్ అయిందని, లారీ ఫైనాన్స్ కింద రూ.36,42,395 చెల్లించాలని గుంటూరు కోర్టులో కేసు వేసి, నోటీసు పంపారు. ఇదేంటని అడిగితే బెదిరిస్తున్నారు. నాకు సొంత ఇల్లు కూడా లేదు. అంత సొమ్ము ఎక్కడ నుంచి తెచ్చికట్టగలను' అంటూ వాపోయాడు. ఓవైపు ఫైనాన్స్ కంపెనీ వాళ్లు తనపై ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు విచారణ జరిపి, న్యాయం చేయాలని.. లేకుంటే తనకు చావే దిక్కు అని వాపోయాడు.





ఎయిమ్స్‌లో ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరిలో ఎయిమ్స్‌లో రేడియో-డయాగ్నోసిస్ విభాగం, అనాటమీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన 'ఇమేజ్ గైడెడ్ మస్క్యులోస్కెలెటల్ ఇంటర్వెన్షన్లపై కాడెరిక్' వర్క్ షాప్, శిక్షణ విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 80 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 10 మంది అధ్యాపకులు విచ్చేశారు. వీరు అత్యాధునిక ఎంఎస్‌కే జోక్యాలపై శిక్షణ ఇచ్చారు. ఇటువంటి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చాలా అరుదు. రోగి ఫలితాలను మెరుగుపరచడానికి యువ రేడియాలజిస్టులను నైపుణ్యంతో సన్నద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మధబానంద కర్, డాక్టర్ శ్రీమంత్ కుమార్ దాస్, డీన్ అకడమిక్స్ డాక్టర్ వరప్రసాద్, జాతీయ అధ్యక్షుడు జైరాజ్ గోవిందరాజ్, జాయ్ ఘోషల్, డాక్టర్ పృథ్వీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులతో ప్రయోజనం ఉందా?

> నా భూమినే 22ఎ లో చేర్చారు..
> రాష్ట్ర మంత్రి లోకేష్‌కు బహిరంగ లేఖ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ సర్వే నంబరు 117/ఎలో ఉన్న 34 సెంట్ల తన స్థలాన్ని నిషేధిత 22(ఎ) జాబితాలో చేర్చారని, దీనిని తొలగించాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అడంగల్‌లో తన పేరు నమోదు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో అనేక సమస్యలు వస్తున్నాయని, వాటిలో ఒకటైనా ఈ ప్రభుత్వం పరిష్కరించిందా? అని ప్రశ్నించారు. తన స్థలాన్ని అన్యాయంగా నిషేధిత జాబితాలో చేర్చారని.. దీనిపై రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు బహిరంగ లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. 2019లో తన స్థలం అన్యాక్రాంతమైనట్లు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని, ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని తెలిపారు. సమావేశంలో షేక్ సైదా, గుర్రం రామారావు, సయ్యద్ కాజా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బండి వితరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

యంగ్ జనరేషన్ టీం చేస్తున్న సేవా కార్యక్రమాలు పలు పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని ప్రముఖ న్యాయవాది హరిదాసు గౌరీశంకర్ అన్నారు. స్వయం ఉపాధి కోసం కోసం ఎదురుచూస్తున్న తెనాలికి చెందిన రమణమ్మకు యంగ్ జనరేషన్ టీం సభ్యులు ఆదివారం తోపుడు బండిని ఆయన చేతులమీదుగా అందజేశారు.



నేడు సాంస్కృతిక వైవిధ్యం - దేశ సమైక్యత పై స్మారకోపన్యాసం

హాజరుకానున్న బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ

మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త, స్వాతంత్ర్య సమరయోధులు మాకినేని బసవపున్నయ్య 112వ జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం 6 గంటలకు "సాంస్కృతిక వైవిధ్యం - దేశ సమైక్యత' అన్న అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్టు చైర్మన్ బి.వి.రాఘవులు స్మారకోపన్యాసం చేస్తారు. స్థానిక గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఎంబివికె ట్రస్టు చైర్మన్ పి.మధు అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ కోరారు.



గుంటూరు సిపిఎం కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న నాయకులు, కార్యకర్తలు

విద్యుత్ ఛార్జీలపై ప్రజల్ని వంచించారు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

తాము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక రేట్లు పెంచి ప్రజల్ని వంచించిందని సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు విమర్శించారు. కూటమి ప్రభుత్వ ఆరు నెలల పాలనలోనే రూ.15,486 కోట్ల భారం వేసిందన్నారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని నిరశిస్తూ ఆదివారం స్థానిక బ్రాడీపేటలో సిపియం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రం నిర్వహించి, విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 పేరుతో, కేంద్రం వికసిత్ భారత్ పేరుతో ప్రచారం చేస్తుందని, అవి ఎలా ఉన్నా రాబోయే 25 ఏళ్లపాటు రూ.1.10 లక్షల కోట్లు విద్యుత్ భారాలు వసూలు చేయటానికి రంగం సిద్ధం చేశారన్నారు. అభివృద్ధి అంటూ పేదలపై భారాలు మోపుతున్నారన్నారు. అంతే కాకుండా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రతి ఇంటికీ రూ.10వేలు చొప్పున 1.50 కోట్ల మంది వినియోగదారులపై రూ.15వేల కోట్ల భారం మోపనున్నారని తెలిపారు. అవినీతిని అరికడతామని అదానితో జగన్ చేసుకున్న అవినీతి ఒప్పందాన్ని కూటమి ప్రభుత్వం ఎందుకు కాపాడుతుందని ప్రశ్నించారు. మోడీ ఆదేశాలతో అదానినీ కాపాడే విషయంలో కూటమి పార్టీలు, వైసిపి కుమ్మక్కు అయ్యారన్నారు. ఒప్పందం రద్దు చేసుకుంటే రూ.3వేల కోట్లు పెనాల్టి చెల్లించాలని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, నయాపైసా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. బంగ్లాదేశ్, శ్రీలంక, దక్షిణాఫ్రి సహా పలు దేశాలోల అదానీ కంపెనీతో ఒప్పందాలను రద్దు చేసుకున్నారని తెలిపారు. అంతర్జాతీయ గజ దొంగ అదానీ లంచాలు ఇచ్చి చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయటానికి కుంటి సాకులు చెబుతున్నారన్నారు. ప్రభుత్వం చెబుతుందే నిజం అనుకున్నా రూ.3వేల కోట్ల పెనాల్టీల కోసం ప్రజలపై రూ.1.10 లక్షల కోట్లు భారం వేస్తారని అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అదానివైపు ఉంటుందో, ప్రజల వైపు ఉంటుందో తేల్చుకోవాలని, సిపియం ప్రజల తరపున నిలబడి పోరాడుతుందని చెప్పారు. సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీలు, ఇతర అదనపు ఛార్జీలు అన్నీ కలుపుకొని బిల్లును లెక్కిస్తే ఒక్కొక్క యూనిట్‌పై ప్రజలను రూ.15లు వసూలు చేస్తున్నారన్నారు. ఇంత పెద్ద ఎత్తున వసూలు చేసి, అదానికి కట్టబెడుతున్నారన్నారు. మంచి పాలన ఇస్తానని వాగ్ధానం చేశారని దానిని వమ్ము చేస్తున్నారన్నారు. ప్రజాగ్రహన్ని గమనించకుంటే సేఫ్టీ వాల్వ్ బద్దలు అవుతుందన్నారు. కేంద్రం టిడిపి ప్రభుత్వంపై ఆధారపడి ఉందని, ఇప్పటికైనా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టాలని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ, కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, కె నళిని కాంత్, ఈమని అప్పారావు, ఎన్ భావన్నారాయణ, ఎం రవి , నాయకులు చిష్టి, జొన్నా శివశంకరరావు, శ్రీనివాసకుమారి, ఎల్ అరుణ, కోటేశ్వరి, సుమ, పద్మ, రమణ, కళ్యాణి, బాబుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాముల విగ్రహానికి నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక హిందూ కళాశాల కూడలి వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ , ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆదివారం ఉదయం పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు నివాళు లర్పించిన అనంతరం కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ పోరాటానికి ప్రతిరూపం పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దళితులను దేవాలయాల లోనికి రానివ్వని రోజులలో వారిని దేవాలయాలలోనికి రానివ్వాలని మొదట పోరాటాన్ని ప్రారంభించిన నాయకులు శ్రీరాములు అని ఆయన అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం, తెలుగు జాతి కోసం 56 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర, గుజరాత్ వంటి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తోడ్పడ్డారన్నారు. ఎమ్మెల్సీ కెఎల్ లక్ష్మణరావు మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ ఆంధ్రులకు ఒక రాష్ట్రం కావాలని మద్రాస్ ప్రెసిడెన్సి లో ఆయన ప్రాణ త్యాగం చేశారని, 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశారని, ఆ తర్వాత కాలంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని అన్నారు . ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తర్వాత అభివద్ధి పథంలో పయనిస్తుందని, విభజన చట్టం చేయబడిందని, ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని వాటిని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రం అభివద్ధి చెందటమే కాకుండా ప్రజానీకం అభివద్ధి చెందటమే అమరజీవి పొట్టి శ్రీరాములు కు నిజమైన నివాళులని ఆయన పేర్కొన్నారు జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, నగరపాల సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపీఎల్ఐడిసీ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, బీసీ సంక్షేమ అధికారి మయూరి, కార్పొరేటర్లు పోతురాజు సమత, ముత్తినేని రాజేష్, బీసీ నాయకులు వేములకొండ శ్రీనివాసరావు, మాజీ మిర్చి యార్డ్ డైరెక్టర్ కొత్తూరు వెంకట్, టిడిపి నాయుకులు దుగ్గిరాల సీతారామయ్య, బిజేపి నాయుకులు చనాకాయల ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో విద్యుత్ బిల్లులు దహనం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని వాగ్దానం చేసి ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఆరు నెలల్లోనే 18 వేల కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు పెంచడం అన్యాయమని సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల అన్నారు. ఈ మేరకు స్థానిక 19 వార్డు సుందరయ్య కాలనీలో ఆమె విద్యుత్ వినియోగదారులను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అధిక విద్యుత్ బిల్లులు రావడంతో ఆగ్రహించిన విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లుల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిన సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యతిరేకించారని,స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టమని పిలిపిచ్చారని కానీ తాము అధికారంలోకి వచ్చి రాగానే విద్యుత్ ఛార్జీలను పెంచారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అదాని కంపెనీలకు ప్రజా సంపదను సమకూర్చి పెట్టేందుకే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచనను ఉపసం



హరించుకోవాలని అన్నారు.లేకుంటే విద్యుత్ ఉద్యమాన్ని ఉదతం చేస్తామని ఆమె హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించే వరకు సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా జరిగే పోరాటాలలో ప్రజానీకమంతా పాల్గొని తమ యొక్క నిరసనను తెలియజేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి ప్రభాకర్, గడ్డం సుస్సులోవ్, జడ రాజకుమార్, మండూరు యోగయ్య, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బెల్టుషాపులను ఉపేక్షించం

నిబంధనల ఉల్లంఘనలపై కేసులు

నాటుసారా నిరోధానికి నవోదయం చైతన్య కార్యక్రమం

ప్రజాశక్తితో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం చేసే మద్యం దుకాణ దారుల లైసెన్సును సస్పెండ్ చేస్తామని ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసులు తెలిపారు. బెల్టు షాపులు నిర్వ హించకూడదని, నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నాటుసారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రవాణా, సరఫరాను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని వివరించారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

బెల్టుషాపుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు?

ఎవరైనా బెల్టుషాపులు ఏర్పాటు చేస్తే అధికారులు గుర్తించి తొలి తప్పుగా రూ.లక్షపూచికత్తుతో బైండోవర్ చేస్తాం. మద్యం దుకాణం వారే బెల్టు షాపు నిర్వహిస్తే వారి లైసెన్సులు సస్పెండ్ చేస్తాం. షాపు యజమానికి రూ.5 లక్షల జరిమానా విధిస్తాం. అలాగే రెండో సారి తిరిగి మళ్లీ పట్టుబడితే శాశ్వతంగా మద్యం దుకాణం లైసెన్సు రద్దు చేస్తాం. మద్యం దుకాణదారులు ఎవ్వరూ ప్రత్యక్షం, పరోక్షంగా కూడా బెల్టు షాపులు నిర్వహించరాదు. ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలను పాటిస్తున్నాం.

ఎంఆర్‌పికే విక్రయించాలన్న నిబంధనలు?

మద్యం దుకాణాల్లో ఎంఆర్‌పికి కన్నా ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి దుకాణం వద్ద ఇందుకు సంబంధించి బోర్డులు కూడా పెట్టించాం. నిబంధనలు ఉల్లంఘిస్తే మొదటి సారి రూ.5 లక్షల జరిమానా విధిస్తామని, రెండో సారి చేస్తే లైసెన్సు రద్దు అవుతుంది. ఎంఆర్‌పికి విక్రయించగా అధిక ధరలకు అమ్మినట్టు నిర్ధారణ అయితే వెంటనే చర్యలు ప్రారంభం అవుతాయం.

నాటుసారా తయారీ, అమ్మకాలపై చర్యలు?

పల్నాడు జిల్లాల్లో నాటు సారా తయారీ, అమ్మకం, రవాణాపై నిఘా విధించాం. సంబంధిత తయారీదారులు,విక్రయదారులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. నవోదయం అనే





కార్యక్రమం ద్వారా వీరిలో చైతన్యం తీసుకువస్తున్నాం. నాటు సారా తయారీ, విక్రయాలను నిషేధించినందు వల్ల ఎవ్వరూ ఇందులో భాగస్వామ్యం కావద్దని గతంలో తయారు చేసిన వారిని చైతన్య పరుస్తున్నాం.

ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న మద్యం?

ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణ, గోవా, కర్నాటక నుంచి గతంలో మద్యం ఎక్కువగా వచ్చేది. ఇప్పుడు చాలా వరకు తగ్గింది. నిఘా పెంచాం.

నిబంధనల ఉల్లంఘనపై కేసులు?

నూతన ఎక్సైజ్ పాలసి అమలులోకి వచ్చినప్పటి నుంచి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై అక్టోబరు 16 నుంచి ఇప్పటి వరకు దాదాపు 250 కేసులు నమోదు చేశాం. ఎన్‌డిపి లిక్కర్, డిఫెన్సు లిక్కర్ విక్రయాల నిరోధానికి చర్యలు చేపట్టాం. నిబంధనలపై ఇప్పటికే మద్యం దుకాణాదారులకు వివరించారు. క్షేత్ర స్థాయిలో నిత్యం పర్యవేక్షణ కొనసాగు తోంది.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి